క్లుప్తంగా

ఘనంగా ఆషాఢ బోనాలు



ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

సుల్తానాబాద్: అమ్మవారి దీవెనలతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. పట్టణంలో ఆదివారం గౌడ సంఘం, పలు కులసంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గౌడ మహిళలు ఎల్లమ్మతల్లి, పోచమ్మతల్లికి బోనం మొక్కలు చెల్లించారు. మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ బోనాలు



బోనాలతో మహిళలు

రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామంలో ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా ఎల్లమ్మ ఆలయానికి చేరుకుని మొక్కులు చెల్లించారు. అనంతరం అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించారు. గౌడ సంఘం సభ్యులు బొల్లపల్లి వెంకటస్వామిగౌడ్, పొన్నం సత్యనారాయణగౌడ్, మేడగోని రాంచంద్రంగౌడ్, వీరవేని సంతోష్‌గౌడ్ పాల్గొన్నారు.

కొండ పోచమ్మతల్లికి బోనాలు



బోనంతో రఘువీర్‌సింగ్

జూలపల్లి: మండల కేంద్రంలో పునర్నిర్మించిన కొండ పోచమ్మతల్లి ఆలయంలో పంబాల పూజారులు పోచమ్మతల్లి నామస్మరణతో పట్నం వేసి బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, సర్పంచుల ఫోరం మండల మాజీ చైర్మన్ దారబోయిన నర్సింహయాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు లోక రవీందర్‌రెడ్డి, సిరికొండ కొమురయ్య, పాటకుల అనిల్, కోడూరి మహేశ్ పాల్గొన్నారు.

మల్లన్న సన్నిధిలో భక్తుల పూజలు

ఓదెల: ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలో భక్తులు ఆదివారం పూజలు చేశారు. మల్లికార్జునస్వామి దర్శనం కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు వచ్చారు. కోనేరులో స్నానాలు చేసి దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం మల్లికార్జునస్వామి, సీతారామచంద్రస్వామి, నందీశ్వరులను దర్శనం చేసుకున్నారు. ఒగ్గు పూజారులతో స్వామివారికి పట్నాలు, బోనాల మొక్కులు చెల్లించారు.

ప్రమాదాల నివారణ కోసమే సర్వే కేవైసీ

జ్యోతినగర్: కేంద్ర ప్రభుత్వం పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు ఐఓసీఎల్ ఎల్‌పీజీ ఇండేన్ గ్యాస్ కస్టమర్లకు గ్యాస్ వినియోగంపై సర్వే చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎన్టీపీసీ రామగుండం శ్రీమయి గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. ఈ నెల 26 నుంచి కార్పొరేషన్ పరిధిలో ఇండేన్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ వినియోగదారులు సిలిండర్ వాడుతున్న విధానాన్ని ఐఓసీఎల్ మెకానికల్ టెక్నీషియన్స్ ఇంటింటా సర్వే జరుపుతున్నారని, ఈ సర్వేకు గ్యాస్ కస్టమర్లు సహకరించాలని ఆయన కోరారు. జిల్లా సివిల్ సప్లై అధికారికి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రాలు అందించామన్నారు. సర్వేలో ఇండేన్ సంస్థ నుండి శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన మెకానిక్ టెక్నీషియన్ ఇంటింటా గ్యాస్ కస్టమర్ల పరిశీలన కోసం వస్తారని, ఆధార్ ఈ కేవైసీ, ఓటీపీ నెంబర్ చెప్పాలని ఇంటి సర్వేకు వచ్చిన బృందం రూ.236 జీఎస్టీతో కలిపి రసీదు ఇస్తారని వివరించారు. లీకేజీ సమస్య ఉంటే టోల్ ఫ్రీ నంబర్ 1906కు దయల్ చేయాలని పేర్కొన్నారు.

గోదావరిఖనిలో మహా సుదర్శన హోమం

గోదావరిఖనిటౌన్: రాష్ట్రీయ సాధు సంరక్షణ సమితి జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్థానిక జీఎం కాలనీ సమీపంలోని శ్రీసత్యసాయి మందిరంలో ఈ నెల 21, 22, 23వ తేదీల్లో మహా సుదర్శన హోమం, శ్రీరాజ శ్యామలాదేవి యజ్ఞ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ స్వామీజీ తెలిపారు. కార్యక్రమానికి పలు రాష్ట్రాల పీఠాధిపతులు హాజరై కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

నానో యూరియానే నయం

- ద్రవరూప యూరియాతో పైరుకు మేలు
- తగ్గనున్న సాగు ఖర్చు.. పెరగనున్న దిగుబడి
- గ్రామాల్లో ప్రచారం చేస్తున్న అధికారులు



నానో యూరియా బాటిళ్లు



వరిపొలంలో స్ప్రే చేస్తున్న రైతు (ఫైల్)

ఎలిగేడు: మండలంలో ఖరీఫ్ సాగు ఊపందుకుంది. వివిధ పంటల్లో దశలవారీగా ఉపయోగించే యూరియా కొరత రైతులను వేధిస్తోంది. ఈ నేపథ్యంలో అధికారులు గుళికల యూరియాకు బదులుగా నానో (ద్రవరూపం)యూరియాను వాడాలని చెప్తూ.. కలిగే ప్రయోజనాలపై విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఖర్చు తగ్గడమే కాకుండా అధిక దిగుబడి వస్తుందని, రవాణా సులభమవుతుందని వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో ఇప్పుడిప్పుడే రైతులకు నానో యూరియా వాడకానికి ముందుకు వస్తున్నారు. అయితే అధికారులు మరింత విస్తృతంగా ప్రచారం చేస్తే అధికసంఖ్యలో రైతులు నానో యూరియా వైపే మొగ్గు చూపే అవకాశం ఉంది.

గుళికల యూరియా కంటే ధర తక్కువే..

నానో యూరియా ఒక్క బాటిల్(500 మి.లీ) 45కేజీల బస్తా గుళికల యూరియాతో సమానమని చెప్తున్నారు. 45కిలోల యూరియా బస్తా ధర రూ.270 కాగా, అరలీటర్ నానో యూరియా రూ.225కే లభిస్తుంది. నత్రజనిని అందించే ఈ ఎరువు ద్వారా మొక్కల్లో పచ్చదనం, చురుకైన పెరుగుదల వస్తుందని అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. పంటలకు నత్రజనిని అందించేలా రైతులు గుళికల యూరియాను 2-3 సార్లు వేస్తున్నారు. ఇందులో నత్రజనిని 30-50 శాతమే పంట వినియోగించుకుంటుంది. మిగతాదంతా వృథా అవుతోంది. నేల, గాలి, నీటిని కలుషితం చేస్తుంది. అదే నానో ఎరువు వాడకంతో ఇలాంటివి జరగవని అధికారులు పేర్కొంటున్నారు.

బహుళ ప్రయోజనకారిగా నానో

నానో యూరియా కణాలు చిన్నవిగా ఉండడంతో పంటకు 80శాతం కన్నా ఎక్కువగా చేరుతుంది. మొక్కలకు నత్రజని అవసరాన్ని సమర్థవంతంగా తీరుస్తూ ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ పెంచుతుంది. వేర్లలో కణజాలం వృద్ధికి ఉపయోగపడుతుంది. సంప్రదాయ యూరియాతో పోలిస్తే 50శాతం, అంతకంటే తక్కువ అవసరం అవుతుండటంతో రైతులకు ఖర్చు తగ్గుతుంది. 500మి.లీ నానో యూరియా బాటిల్ సులభంగా ఎక్కడికైనా తీసుకవెళ్లవచ్చని అధికారులు చెప్తున్నారు. ఇది లీటర్ నీటికి 2-4 మి.లీ.కలిపి పంట చురుకైన ఎదుగుదల దశలో ఆకులపై పిచికారీ చేయాలి. ఎకరాకు లీటర్ నానో యూరియా సరిపోనుండగా, పంట వేసిన 20-25 రోజుల్లో ఓసారి, మరో 20-25రోజుల తర్వాత మరోసారి పిచికారీ చేయాలి. ఈ యూరియా ద్రవరూపంలో ఉండటంతో ఆకులపై పిచికారీ చేసినప్పుడు రంధ్రాల ద్వారా సులభంగా మొక్క అన్ని భాగాలకు చేరుకుంటుంది.

దిగుబడి పెరుగుతుంది



గుళికల ఎరువు కంటే నానో ఎరువులు చాలా మేలైనవి. వరి నాటుకు ముందుగా ఒకే సారి నానో డీఏపీని పొలంలో పిచికారీ చేయాలి. అలాగే నానో యూరియాను లీటర్ నీటికి 2మి.లీ లేదా 4మి.లీ చొప్పున కలిపి మొదట పంట పెరుగు దశలో, తర్వాత నెలలోపు పూత దశలో పిచికారీ చేయాలి. దీంతో పంట దిగుబడి పెరుగుతుంది.

– ఏవో ఉమాపతి, ఎలిగేడు



యైటింక్లయిన్‌కాలనీ: కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 17వ, 18వ డివిజన్ ఏరియాల్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయి. కాలనీ సంతోష్‌నగర్, అల్లూరు, హనుమాన్‌నగర్ తదితర ఏరియాల్లో నిత్యం పందులు తిరుగుతూ కూడలి ప్రాంతాల్లో జనాలు పడేసిన చెత్తచెదారం వద్దకు చేరి అక్కడి నుంచి ఇళ్లల్లోకి రావడంతో దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500



సుల్తానాబాద్‌రూరల్: 1986-87 బ్యాచ్..



రామగిరి: 1996-97 బ్యాచ్ విద్యార్థులు



జూలపల్లి: 1998-99 బ్యాచ్..

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1986-87లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మండలంలోని నర్సయ్యపల్లిలోని విజయ గార్డెన్స్‌లో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఉల్లాసంగా గడిపారు. పూర్వ విద్యార్థులు కరుణాకర్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, ఆంజనేయులు, సురేశ్ తదితరులు ఉన్నారు.

రామగిరి: మండలంలోని కల్వచర్ల శాతవాహన ఉన్నత పాఠశాలలో 1996-97లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆదివారం సెంటినరీకాలనీ కమ్యూనిటీ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు అవదానుల శ్రీనివాస్, జి.నారాయణ, రాజేందర్, చంద్రకిరణ్‌ను సన్మానించారు. పూర్వ విద్యార్థులు తాటి సతీశ్, బుడిగె శ్రీధర్, బూసాల సూర్యప్రకాశ్, వంశీ, కుమార్‌స్వామి, వీణ, వనజ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1998-99లో పదో తరగతి వరకు కలిసి చదువుకున్న మిత్రులు ఆదివారం పెద్దాపూర్ శ్రీలక్ష్మీనృసింహస్వామి ఆలయం వద్ద ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తమకు పాఠాలు బోధించిన గురువులను సన్మానించారు. పూర్వ విద్యార్థులు సంబారి శ్రీనివాస్, అమరగాని గంగాధర్, వెంకటేశ్, కొంజెర్ల శ్రీనివాస్, మారం ఐలయ్య, పరమేశ్వర్‌రెడ్డి, గుర్రం పద్మారెడ్డి, బొంగాని లక్ష్మి, దేవసాని శైలజ, లలితారెడ్డి ఉన్నారు.

మందకృష్ణ మాదిగ సభ విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి వెంకటేశ్వర్‌రావు

సుల్తానాబాద్: జిల్లా కేంద్రంలో ఈనెల 25న జరిగే దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల ఆసరా పింఛన్ల పెంపు కోసం తలపెట్టిన సన్నాహక సదస్సు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ, కో-ఇన్‌చార్జి ఏక్ శంకర్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి కన్నం రఘు కోరారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 13న హైదరాబాద్‌లో నిర్వహించనున్న దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళల ఆసరా పెన్షన్ల పెంపు కోసం నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయడం కోసం ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25న పెద్దపల్లిలో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు మంథని చందు మాదిగ, రాష్ట్ర నాయకులు అంబాల రాజేందర్ మాదిగ, సుల్తానాబాద్ మండల ఇన్‌చార్జి మడిపల్లి దశరథం, కవ్వంపల్లి దుర్గన్న, ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు కనకం శంకర్ మాదిగ, ఎలిగేడు ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, పిడుగురాళ్ల మాణిక్, కొమురయ్య మాదిగ, పొన్నాల మల్లేశ్, దాసరి సంపత్, కవ్వంపల్లి సంతోషమ్మ, చిలుముల రాజయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

ఎలిగేడు: దివ్యాంగులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.4016 పెన్షన్‌ను రూ.6వేలకు పెంచాలని, వితంతువులు, వృద్ధులు, ఒంటరి మహిళలతోపాటు ఇతర పింఛన్లను రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి పెద్దపల్లి డివిజన్ ఇన్‌చార్జి కన్నం రఘుపతి డిమాండ్ చేశారు. ఈనెల 25న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో ఆదివారం దివ్యాంగ హక్కుల పోరాటసమితి మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగల హక్కుల పోరాట సమితి మండల కన్వీనర్‌గా మొలుగూరి సదానందం, కోకన్వీనర్‌గా ముద్రవేణి లచ్చయ్యను నియమించినట్లు తెలిపారు. నాయకులు మేకల రాజయ్య, రామచంద్రారెడ్డి, ఎలుగు కుమార్ పాల్గొన్నారు.

కొత్తూరులో సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు



ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఎస్సై, గ్రామస్తులు

ధర్మారం: మండలంలోని కొత్తూరులో ఇదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ కొలుముల దామోదర్‌యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోలార్ సీసీ కెమెరాలను ఆదివారం ధర్మారం ఎస్సై ప్రవీణ్‌కుమార్ ప్రారంభించారు. దామోదర్‌యాదవ్ తండ్రి, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు కొలుముల గంగన్నను ఎస్సై ప్రవీణ్‌కుమార్, గ్రామస్తులు సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోపడుతాయన్నారు.

సహజ కవయిత్రి రాజేశ్వరికి పురస్కారం



సన్మానిస్తున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

పెద్దపల్లిరూరల్: పట్టణానికి చెందిన సహజ కవయిత్రి బొమ్మిదేని రాజేశ్వరికి 'చైతన్యశీలి దాశరథి' అనే కవితను రాసి ఆలపించి పలువురి మన్ననలు పొందారు. కరీంనగర్ ఫిలింభవన్‌లో ఆదివారం మహాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కవి సమ్మేళనంలో పెద్దపల్లి సహజ కవయిత్రి రాజేశ్వరి ఆలపించిన కవిత పలువురి ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ రాజేశ్వరిని సత్కరించారు. కార్యక్రమంలో గంద్ర లక్ష్మణ్‌రావు, కొత్త అనిల్‌కుమార్, నీలగిరి అనిత, బొమ్మకంటి కిషన్, చిందం సునీత, తిరునగరి శరత్‌చంద్ర ఉన్నారు.

ఏసీపీకి పరామర్శ

సుల్తానాబాద్: పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణను సుల్తానాబాద్ స్పోర్ట్స్ అధ్యక్షుడు ఎం.రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి పరామర్శించారు. ఆదివారం జైపూర్ మండలం రసూల్‌పల్లిలో ఏసీపీని వారి గృహంలో కలిశారు. తండ్రి అయిలయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో వారిని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.

రజకసేవ సంఘం ఆధ్వర్యంలో బోనాలు

జ్యోతినగర్: కార్పొరేషన్ మూడో డివిజన్ మేడిపల్లిలో రజకసేవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢం సందర్భంగా పోచమ్మతల్లి బోనాలు, మడేలేశ్వర స్వామి బోనాలు ఘనంగా నిర్వహించారు. మేడిపల్లిలో మహిళలు బోనాలతో పోచమ్మ ఆలయం, మడేలేశ్వరాలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. ఎన్టీపీసీ పట్టణ రజక సేవ సంఘం అధ్యక్షుడు పూసాల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మడిపెల్లి మల్లేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకులు ఈదునూరి మల్లేశ్, మల్లేశ్, అభిషేక్ పాల్గొన్నారు.

షిఫ్టుకు ఇద్దరు పంప్ ఆపరేటర్లను కేటాయించాలి

గోదావరిఖని: గోదావరి తీరంలోని ఇంటెక్ వెల్ వద్ద ఆదివారం కూడా ఇద్దరు పంప్ ఆపరేటర్లను కేటాయించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. స్థానిక గోదావరి తీరంలోని ఇంటెక్ వెల్ ప్రాంతాన్ని ఆదివారం పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. ఒక్కరినే కేటాయించడం మూలంగా అనర్థాలు జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు రంగు శ్రీనివాస్, తాని రాజబాబు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



వంతెన నిర్మించారు... తారు మరిచారు

రామగుండం: పొట్యాల ప్రధాన రహదారి బ్రాహ్మణపల్లి గ్రామ శివారులో రూ.రెండు కోట్ల నిధులతో నిర్మించిన వంతెన నిర్మాణం పూర్తి చేసిన కాంట్రాక్టరు వంతెనకు ఇరువైపులా తారు వేయకుండా అలాగే వదిలిపెట్టారు. దీంతో రాళ్లు తేలి వాహనాల రాకపోకలతో దుమ్ము లేవడంతో పాటు కంకర రాళ్లపై ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే తారు వేయించాలని గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.



రోడ్డుపై పశువుల సంచారంతో ప్రమాదాలు

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 22వ డివిజన్ గౌతమినగర్ ప్రధాన చౌరస్తాలో పశువులు రోడ్డుపై సంచరించడంతో ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి రోడ్డుపై సంచరిస్తున్న పశువులను బంజరు దొడ్డికి తరలించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది



సన్మానిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ వీరస్వామిగౌడ్

ఎలిగేడు: రాష్ట్రంలో గ్రామీణ క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని మాజీ ఎంపీపీ బుర్ర వీరస్వామిగౌడ్ అన్నారు. అంతర్జాతీయ చదరంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల కేంద్రానికి చెందిన ఎస్‌జీఎఫ్ నేషనల్ చదరంగం క్రీడాకారుడు తాటిపల్లి విశాల్, అండర్-13 క్రీడాకారుడు కౌట్టి రిషిరాజ్‌ను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ సభ్యులు కౌట్టి రాఘవేంద్ర, ఎలిగేడు మాజీ వార్డు సభ్యులు తాటిపల్లి సతీశ్‌బాబు, కవ్వంపలి (బంగ్లా)శ్రీనివాస్, పద్మశాలీ సంఘం మాజీ అధ్యక్షుడు ఐట్ల శ్రీనివాస్, కెక్కర్ల చందూగౌడ్ పాల్గొన్నారు.

బోనాల ఉత్సవాల్లో మీర్జంపేట డప్పు కళాకారులు



ఉత్సవాల్లో మీర్జంపేట డప్పు కళాకారులు

కాల్వశ్రీరాంపూర్: హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఆషాఢమాసం బోనాల ఉత్సవాల్లో ఆదివారం మండలంలోని మీర్జంపేటకు చెందిన డప్పు కళాకారులు పాల్గొన్నారు. జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితతో వారు సెల్ఫీ దిగారు. కార్యక్రమంలో సిరికొండ కొమురయ్య, పుల్లూరి రాజు, సిరికొండ సూర్య, సతీశ్, నరేశ్, ఓదెలు, సురేశ్, రమేశ్, మల్లేశ్, శంకర్, తరుణ్, మల్లేశ్ పాల్గొన్నారు.

రోడ్డుపై బీజేపీ నాయకుల నిరసన



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని కిష్టంపేట-మీర్జంపేట ఆర్‌అండ్‌బీ రహదారిపై కేజ్ వీల్స్ నడపడంతో రహదారులు ధ్వంసం అవుతున్నాయని ఆదివారం బీజేపీ నాయకులు వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. రహదారులపై కేజ్‌వీల్స్ ట్రాక్టర్లు నడపొద్దని కలెక్టర్ హెచ్చరించినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు కూడా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గూడెం జనార్దన్‌రెడ్డి, నాయకులు రాజ్‌కుమార్, సతీశ్, ఉదయ్, కిరణ్, శ్రీకాంత్, నరేశ్, తిరుపతిరెడ్డి, సాయిచందర్, శివరాం, అనిల్ ఉన్నారు.

బోర్‌వెల్ మంజూరుపై హర్షం

మంథనిరూరల్: మంథని మండలం సూరయ్యపల్లి గ్రామంలోని ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ వద్ద నీటి సమస్య తీర్చేలా బోర్‌వెల్ మంజూరు చేయడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల ముదిరాజ్ కులస్తులు మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నీటి సమస్య విన్నవించారు. కాగా స్పందించిన మంత్రి బోర్‌వెల్ మంజూరు చేయగా శనివారం పనులు ప్రారంభించారు. తమ సమస్యను పరిష్కరించిన మంత్రికి ముదిరాజ్ కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంథని కరుణ కృష్ణ, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జి ఆరెల్లి కిరణ్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ ఆకుల కిరణ్, గ్రామశాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.